తీన్మార్
నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక
విలేకరులు కావలెను
పత్రిక రంగంలో మరో సంచలనం, వినూత్న రీతిలో వెలుబడతూ విశేష ప్రజాదరణ పొందుతున్న
తీన్మార్ తెలుగు దిన పత్రిక
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాలలో పని చేయుటకు
జిల్లా బ్యూరో చీఫ్ లు, జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు,
జిల్లా క్రైమ్ రిపోర్టులు, నియోజకవర్గ ఇంచార్జీలు, మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించగలరు
అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత,
కొత్త వారికి అవకాశం ఇవ్వబడును.
ఈ క్రింది నెంబర్ల ను ఫోన్ ద్వారా లేదా వాట్సప్ ద్వారా సంప్రదించగలరు
9177108128, 9966847463



# తీన్మార్
నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక
teenmaardesk@gmail.com

for e-paper scan now

ములుగు | సంపుటి : 02 | సంచిక : 209 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | సోమవారం | 6 నవంబర్ 2023 | పేజీలు : 08 | వెల ₹5







# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక


teenmaardesk@gmail.com

for e-paper scan now

ములుగు | సంపుటి : 02 | సంచిక : 209 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | సోమవారం | 6 నవంబర్ 2023 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## ఎన్నికల ప్రచారంలో కూలీలు



- తమ వెంట తిప్పించుకుంటున్న అభ్యర్థులు
- కేడర్ సరిపోని పార్టీల వినూత్న ప్రయోగం
- తమ బలాన్ని నిరూపించుకోవడానికి ప్రయత్నం
- గెలుపే లక్ష్యంగా వ్యూహ రచన

వివరాలు 3లో

## ఎన్నికలు రాగానే ఆగం ఆగం కావద్దు

పార్టీలు గందరగోళ పరిస్థితి తెచ్చేందుకు కుట్రలు చేస్తున్నారు : సీఎం కేసీఆర్



.. వివరాలు 3లో

## నేను సీఎం కాలేను.. రేవంత్ రెడ్డి బకరా అవుతాడు

బిజెపి ఎంపీ బండి సంజయ్



.. వివరాలు 3లో

## నియంత పాలనను తరిమి కొట్టాలి

వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధినేత్రి వైయస్ షర్మిల



.. వివరాలు 3లో

## గౌడుల ఏకమే లక్ష్యం అంటూ పరిటాల పిలుపు

పదివేల మందితో భారీ బహిరంగ సభకు సన్నాహాలు

హాజరైన సర్వాయి పాపన్న గీతా కార్మిక సంఘం రాష్ట్ర కార్యవర్గం

జిల్లా అధ్యక్షులు పరిటాల రవి కుమార్ గౌడ్

3



## జనసేనతో బీజేపీ పొత్తుకు కారణాలు చెప్పిన కిషన్ రెడ్డి

తెలంగాణ బ్యూరో, నవంబర్ 05 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో బీజేపీ ఎన్నికల అజెండా పై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పష్టత ఇచ్చారు. తెలంగాణకు బీసీ నేత ను ముఖ్యమంత్రిని చేయటమే బీజేపీ లక్ష్యమని

మిగతా 3 లో



## వరంగల్ బిఆర్ఎస్‌లో భారీ చేరికలు



3

కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన దాస్యం



## చత్తీస్ ఘడ్ రాష్ట్ర సరిహద్దుల్లో డ్రై డేగా పాటించాలి

ఈ నెల 5వ తేదీ నుండి 7వ తేదీ వరకు మద్యం దుకాణాలు బంద్ పాటించాలి

ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

.. వివరాలు 3లో



# ఎన్నికలు రాగానే ఆగం ఆగం కావద్దు

కొత్తగూడెం, నవంబర్ 05 (తీన్మార్ న్యూస్): ఎన్నికలు రాగానే ఆగం ఆగం కావద్దు. నిమ్మలంగా ఆలోచన చేసి ఓటు వేయాలి. విపక్షాల మాటల మాయలో పడొద్దు. వారు గందరగోళ పరిస్థితి తెచ్చేందుకు కుట్రలు చేస్తారని సీఎం కేసీఆర్ అన్నారు. 50 ఏళ్ల కాంగ్రెస్ పాలనను, 10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనను బేరీజు వేసుకోవాలన్నారు. కొత్తగూడెంలో నిర్వహించిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో సీఎం పాల్గొని మాట్లాడారు. దేశంలో ఆలోచించి ఓటు వేసే పరిస్థితులు రావాలి. తెలంగాణ తెచ్చిన వాడిగా తెలంగాణ బోగోగులు కోరుకున్న వాడిగా చెబుతున్నా తమషాగా ఓటు వేయొద్దు. ఎవడో చెబితే ఓటు వేయొద్దు. బాగా ఆలోచించి పరిణతితో ఓటు హక్కును వినియోగించుకోవాలి. ఎన్నికలొస్తే అబద్ధాలు చెప్పడం, బూతులు తిట్టుకోవడం, మోసపూరిత వాగ్ధానాలు. ఇదీ మన దేశంలో జరుగుతున్న తంతు అన్నారు. ప్రజల చేతిలో ఉన్న ఒకే ఒక్క వజ్రాయుధం లాంటి ఆయుధం ఓటు. ఆ ఓటు ఆగమాగం వేస్తే మన తలరాత కింద మీదైతది. ప్రజలు కోరుకున్న వాళ్లు గెలిచినప్పుడే అది ప్రజల గెలుపు అయితదన్నారు. పోటీ ఉన్న అభ్యర్థి గుణగణాలు చూసి ఓటు వేయాలి. అభ్యర్థుల వెనుక ఉన్న పార్టీ చరిత్రను చూడాలి. వారి వైఖరులను గమనించారు. రాష్ట్ర అభివృద్ధికి వారు ఏ విధంగా ఉపయోగపడతారో ఆలోచన చేయాలని సూచించారు. కొత్తగూడెం వనమా వెంకటేశ్వరరావు మంచి వ్యక్తి. ఎప్పుడు నియోజకవర్గం గురించే ఆలోచనలు చేస్తారు. అలాంటి వ్యక్తికి ప్రజలు మరో సారి ఆశీర్వదించాలని కోరారు.

# నియంత పాలనను తరిమి కొట్టాలి

తెలంగాణ బ్యూరో, నవంబర్ 05 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల హడావుడి కొనసాగుతున్న వేళ ఎన్నికలలో పోటీకి దూరంగా ఉంటామని పేర్కొన్న వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధినేత్రి వైయస్ షర్మిల సోషల్ మీడియా వేదికగా సీఎం కేసీఆర్, కేటీఆర్ ను, కెసిఆర్ కుటుంబ పాలనను టార్గెట్ చేస్తూనే ఉన్నారు. నిన్నటికి నిన్న కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో సీఎం కేసీఆర్ ను టార్గెట్ చేసి విమర్శలు గుప్పించిన షర్మిల దొర గారి కమిషన్ల కాళేశ్వరం దుస్థితి అంటూ సోషల్ మీడియా ద్వారా చెప్పే ప్రయత్నం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు పై వెంటనే ఒక దర్యాప్తు కమిషన్ వేయాలని జరిగిన అవినీతిపై విచారణ తక్షణం చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని షర్మిల డిమాండ్ చేశారు. ఇక తాజాగా బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం పై మండిపడిన షర్మిల అభివృద్ధిపై చర్చించే దమ్ము, ధైర్యం లేక ఇంకా సెంటిమెంట్ ని వాడుకుంటున్నావా కేటీఆర్ అంటూ కేటీఆర్ పై విమర్శల వర్షం కురిపించారు. మీ తండ్రీకొడుకులను మించిన తెలంగాణ ద్రోహులు ఇంకెవ్వరూ ఉండరు అని పేర్కొన్నారు. నమ్మి రెండు దఫాలు అధికారమిస్తే రాష్ట్ర సంపదను పందికొక్కుల్లా తిన్న వెన్నుపోటుదారులు మీరు కేటీఆర్ పై నిప్పులు చెరిగారు. ప్రజల సంక్షేమాన్ని గాలికొదిలి, కుటుంబాన్ని అభివృద్ధి చేసుకున్న బందిపోట్లు మీరు అని వైఎస్ షర్మిల మండిపడ్డారు. రాష్ట్రాన్ని 4 లక్షల కోట్ల అప్పుల్లో నెట్టి దివాలా తీయించిన దొంగలు మీరని టార్గెట్ చేశారు. కోటి ఎకరాల మాగాణానికి సాగునీరని పనికి రాని ప్రాజెక్ట్ కట్టి లక్ష కోట్లు కాజేసిన దోపిడీదారులు మీరన్నారు.ఇంటికో ఉద్యోగం అని చెప్పి 10 ఏళ్లలో లక్ష ఉద్యోగాలు ఇవ్వలేని మీరు నిరుద్యోగుల పాలిట వ్యతిరేక శక్తులని విమర్శించారు. 3 ఎకరాల భూమి,ఇంటికి 10 లక్షలు అని చెప్పి దళితులను దగా చేసిన దళిత ద్రోహులు మీరని తిట్టిపోశారు. నిధులు, నీళ్లు, నియామకాల కోసం ప్రజలంతా ఏకమై సాగించిన ఉద్యమం సాక్షిగా ప్రత్యేక రాష్ట్రం ఏర్పడితే నిధులు మీ ఖజానాకే నీళ్లు మీ ఫామ్ హౌజ్ కే నియామకాలు మీ ఇంట్లోకే అంటూ విరుచుకుపడ్డారు.

# వరంగల్ బిఆర్ఎస్ లో భారీ చేరికలు

వరంగల్, నవంబర్ 05 (తీన్మార్ న్యూస్): గ్రేటర్ వరంగల్ 51వ డివిజన్ కు చెందిన వివిధ పార్టీల నుండి 50 మందికి పైగా యువకులు ఈరోజు హన్మకొండలోని బిఅర్ఎస్ పార్టీ కార్యాలయంలో హనుమకొండ జిల్లా అధ్యక్షులు, ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ సమక్షంలో బిఅర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. వీరందరికీ దాస్యం వినయ్ భాస్కర్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ కేసిఆర్ 2023 (కెసిఆర్ భరోసా) మానిఫెస్టో కి ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని, అభివృద్ధి చేసిన బిఅర్ఎస్ పార్టీ ని,ప్రజలు ఆదరిస్తారని అన్నారు. పార్టీలో చేరిన వారిని సముచిత స్థానం ఇచ్చి వారిని కాపాడుకుంటమాని అన్నారు. 51వ డివిజన్ కార్పొరేటర్ బోయినపల్లి రంజిత్ రావు డివిజన్ అధ్యక్షుడు గంగాధరి రాజు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.పార్టీలో చేరిన వారిలో మట్ట వంశీ, పోరిక దీపక్,దువ్వ ప్రవీణ్, శ్రీనివాసరావు, రాకేష్, దీపక్, ఉదయ్, రామ్ చరణ్, అక్షిత్, వినయ్ వీరితో పాటు పలువురు పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కన్వీనర్ జనార్ధన్ గౌడ్, నాయకులు కోన శ్రీకర్, శ్యామ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# జనసేనతో బీజేపీ పొత్తుకు కారణాలు చెప్పిన కిషన్ రెడ్డి

మొదటి పేజీ తరువాయి

చెప్పారు. బీఆర్ఎస్ పోయి కాంగ్రెస్ అధికారంలోకి వస్తే తెలంగాణలో మార్పు రాదన్నారు. మిగిలిన సీట్లకు అభ్యర్థులు జనసేనతో పొత్తు వ్యవహారం పైనా స్పందించారు. అదే సమయంలో బీజేపీకి బీఆర్ఎస్‌తో ఎలాంటి సంబంధాలు లేవని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ ఎన్నికల్లో జనసేనతో కలిసి పోటీ చేస్తున్నామని తెలిపారు. కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. సీఎం కేసీఆర్ కామారెడ్డిలోనూ, గజ్వేల్‌లోనూ ఓటమి పాలవుతారని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. డబ్బుతో అభ్యర్థులు, నాయకులను కొనవచ్చు కాని, ప్రజల కోపాన్ని తగ్గించలేరని తెలిపారు. హుజురాబాద్ ఉపఎన్నికల్లో వచ్చిన ఫలితమే తెలంగాణవ్యాప్తంగా రాబోతోందని కిషన్‌రెడ్డి అన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణ యువత సునామిలా విజృంభించి బీఆర్ఎస్‌ను తుడిచిపెడుతుందని ప్రకటించారు. ప్రజా ఆందోళనలను అణిచివేస్తోందని పేర్కొన్నారు. రాష్ట్రంలో సీఎం, మంత్రులను కలిసే వీలు లేకుండా పోయిందన్నారు. దళితుడిని సీఎం చేస్తానని కేసీఆర్ మాట తప్పారని ఉద్యోగ నియామకాల్లో విఫలమయ్యారని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. జనసేనతో పొత్తుకు కారణం జనసేన ఎన్డీయే భాగస్వామి కాబట్టే ఆ పార్టీతో పొత్తు ఉందని కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. కే తెలంగాణ ఎన్నికల్లో జనసేనతో కలిసి పోటీ చేస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ పై కూడా కిషన్ రెడ్డి ఫైర్ అయ్యారు. గ్యారెంటీల పేరుతో ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తోందని కిషన్ రెడ్డి అన్నారు. ఐదేళ్లలో వచ్చే వ్యతిరేకత కర్నాటకలో కాంగ్రెస్ ప్రభుత్వంపై ఐదు నెలల్లోనే వచ్చిందని విమర్శించారు. ఐదు రాష్ట్రాల ఎన్నికలకు డబ్బు పంపించేందుకు కర్నాటక కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక ట్యాక్స్ వసూలు చేస్తోందని ఆరోపించారు. తెలంగాణకు బీసీ నేత ను ముఖ్యమంత్రిని చేయటమే బీజేపీ లక్ష్యమని చెప్పారు.

# చత్తీస్ ఘడ్ రాష్ట్ర సరిహద్దుల్లో డ్రై డేగా పాటించాలి

ములుగు, నవంబర్ 05 (తీన్మార్ న్యూస్): చత్తీస్ ఘడ్ రాష్ట్ర శాసన సభ కు తొలి విడతలో ఈనెల నవంబర్ 7వ తేదీన బిజాపూర్ జిల్లాలో ఎన్నికలు జరగనున్న సందర్భంగా చత్తీస్ ఘడ్ రాష్ట్ర సరిహద్దుకు అనుకొని 5కిలో మీటర్ల పరిధిలోని అన్ని మద్యం దుకాణాలు, కల్లు డిపోలను ఈ నెల 5వ తేదీ సాయంత్రం 5గం నుండి 7వ తేదీ సాయంత్రం 6గం వరకు పోలింగ్ ముగిసే వరకు మూసి ఉంచాలని డ్రై డే గా పాటించాలని ఆదివారం ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఒక ప్రకటనలో తెలిపారు. ఏదైనా ఉల్లంఘనలు గుర్తించబడితే, ఎక్సైజ్ చట్టం ప్రకారం తగిన చర్య తీసుకోవడం జరుగుతుందని ఆ ప్రకటనలో ఆమె పేర్కొన్నారు.

# ఎన్నికల ప్రచారంలో కూలీలు

తెలంగాణ బ్యూరో, నవంబర్ 05 (తీన్మార్ న్యూస్): ఎక్కడ చూసినా అసెంబ్లీ ఎన్నికల సందడే కనిపిస్తోంది. పోలింగ్ తేదీ దగ్గర పడుతున్న కొద్దీ రాజకీయ నేతలు బిజీ అయ్యారు. ముఖ్యంగా అభ్యర్థులు ఓటర్లను ప్రసన్నం చేసుకొనే పనిలో పడ్డారు. ప్రచారంలో వేగంగా దూసుకెళ్తున్నారు. నామినేషన్ దాఖలు పర్వం ముగి యక ముందే హడావిడి మొదలైంది. అభ్యర్థులు ఊరూవాడా తిరుగుతూ తమకు ఓటు వేయాలని ప్రజలను వేడుకుంటున్నారు. మరోపక్క వారి తరపున ముఖ్య నాయకులు, కార్యకర్తలు సైతం తమ పార్టీ అభ్యర్థిని గెలిపించుకొనేందుకు శాయశక్తులా శ్రమిస్తున్నారు. అయితే.. రాజకీయ పార్టీలు ఈ ఎన్నికల్లో తమ బలాన్ని నిరూపించుకొనేందుకు పడుతున్న పాట్లు అన్నీ ఇన్నీ కావు. ఎన్నికల్లో ఎలాగైనా గట్టెక్కాలనే ఉద్దేశంతో పార్టీ కేడర్ అంతటినీ ప్రచారంలో దింపుతున్నాయి. ఇంటింటికీ తిప్పుతూ వారి ద్వారా ఓట్లు అభ్యర్థిస్తున్నాయి. అయితే.. ఎన్నికల ప్రచారానికి కేడర్ సరిపోని పార్టీలు దినసరి కూలీలను సైతం ఉపయోగిస్తున్నారని తెలిసింది. మరికొన్ని పార్టీలు మాత్రం కేడర్ సరిపోయినా తమ బలమేమిటో నిరూపించుకోవడానికి కూలీలను వాడుతున్నాయని తెలుస్తోంది. వివిధ పనులకు వెళ్లడం కన్నా అభ్యర్థుల వెంట ప్రచారానికి వెళ్లడమే బెటర్ అని శ్రమజీవులు భావిస్తున్నారనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.



### కడుపు నిండా భోజనం

రోజువారీ కూలీలకు పొద్దంతా కష్టపడితే వచ్చే వేతనం కన్నా అభ్యర్థులు ఇచ్చే పైసలే సరిపోతాయని భావిస్తున్నారు కూలీలు. టీలు, టిఫిన్లు, మధ్యాహ్న భోజనంతోపాటు రూ. 100 నుంచి రూ. 500 వరకు ముట్టజెబుతుండటంతో అభ్యర్థుల వెంట తిరగడానికే పలువురు మొగ్గు చూపుతున్నారని తెలుస్తోంది. అభ్యర్థులు ప్రచారానికి వెళ్లే సమయంలో తమ వెంట జనం కనిపించేందుకు ముందుగానే కూలీలను బుక్ చేసుంకుంటున్న పరిస్థితి నెలకొంది. ఉదయం లేవగానే కూలీలు అభ్యర్థుల ఇంటి ముందు వాలిపోతున్నారని, అల్పాహారం తీసుకొని ప్రచారానికి బయల్దేరుతున్నారని తెలుస్తోంది.

### కార్యకర్తలకు బీరు, బిర్యానీలు!

పొద్దంతా కష్టపడి అలసిపోయిన నాయకులు, కార్యకర్తలకు అభ్యర్థులు సాయంత్రం వేళల్లో బీరు, బిర్యానీలు సమకూర్చుతున్నట్టు తెలిసింది. అనుచరులు చేజారిపోకుండా ఇవన్నీ ప్రిపేర్ చేస్తున్నట్టు సమాచారం. దీంతో మద్యం షాపులకు, హెూటళ్లకు మస్తు గిరాకీ పెరిగింది. క్యాటరింగ్ చేసే వారికి కూడా చేతినిండా పని దొరికిందని తెలుస్తోంది. ఓ ప్రధాన పార్టీకి చెందిన నాయకులు భూ పాలపల్లిలోని ఓ హెూటల్‌ను బుక్ చేసుకొని ప్రతి రోజూ మాంసాహారాన్ని తయారు చేయించి కార్యకర్తలకు పెట్టిస్తున్నారని సమాచారం.

# గౌడుల ఏకమే లక్ష్యం అంటూ పరిటాల పిలుపు



భువనగిరి జిల్లా ప్రతినిధి, నవంబర్ 05 (తీన్మార్ న్యూస్): గౌడులని ఏకం చేయడమే లక్ష్యమని, గౌడ కులస్తుల సమస్యల పరిష్కారం దిశగా అడుగులు వేయడానికి ఏకం కావాల్సిన సమయం వచ్చిందని, సర్వాయి పాపన్న గీతా కార్మిక సంఘం భువనగిరి జిల్లా అధ్యక్షులు పరిటాల రవి కుమార్ గౌడ్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని హెూటల్ వివేరా లో జిల్లా అధ్యక్షులు పరిటాల రవి కుమార్ గౌడ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథులుగా గౌడ సంఘాల జాతీయ అధ్యక్షులు పంజాల జైహింద్ గౌడ్ తో పాటు రాష్ట్ర కార్యవర్గం, వివిధ జిల్లాల అధ్యక్షులు హాజరైనారు. భువనగిరి జిల్లా కేంద్రంలో గౌడుల సమస్యలపై పోరాటానికి పదివేల మందితో భారీ బహిరంగ సభ ఏర్పాటు కి సన్నాహాలు చేసినట్టు, రంగం సిద్దం చేసినట్టు వెల్లడించారు. సమస్యలను పరిష్కార దిశగా అడుగులు వేసి, కావలసిన వాట కోసం అందరూ కృషి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ అధ్యక్షులు పంజాల జైహింద్ గౌడ్, గౌరవ అధ్యక్షులు గనగాని సత్యనారాయణ గౌడ్, రాష్ట్ర అధ్యక్షులు సింగం సత్తయ్య గౌడ్, రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ సంపునూరి మల్లేశం గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కోడూరి పరుషరాములు గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మ్యాడగోని బుచ్చయ్య గౌడ్, రాష్ట్ర ముఖ్య సలహాదారుడు కోలా లక్ష్మణ్ గౌడ్, రాష్ట్ర కార్యదర్శి పైడిపల్లి అంజన్న గౌడ్, యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోడిశాల రమేష్ గౌడ్, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ముత్యం శంకర్ గౌడ్, భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి గుండాల యాదయ్య గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# నేను సీఎం కాలేను.. రేవంత్ రెడ్డి బకరా అవుతాడు



తెలంగాణ బ్యూరో, నవంబర్ 05 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరగనున్న ఎన్నికలకు ప్రచారం హెూరాహెూరీగా సాగుతున్న వేళ బిజెపి ఎంపీ బండి సంజయ్ సీఎం పదవిపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సీఎం పదవి పై తనకు మోజు లేదని పేర్కొన్న బండి సంజయ్ ఒకరిద్దరు చెప్పినంత మాత్రాన తాను సీఎం కాలేనని స్పష్టం చేశారు. బండి సంజయ్ అధిష్టానానికి కట్టుబడి ఉంటాడని ఆయన వెల్లడించారు. ఇక తెలంగాణ కాంగ్రెస్ ను ఉద్దేశించి ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేసిన బండి సంజయ్ సీఎం పొగ గాంధీభవన్ ను తాకిందన్న ఆయన టీపిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి బకరా అవుతారని బండి సంజయ్ పేర్కొన్నారు. బీసీని సీఎం చేయని బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు వెంటనే వారికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పార్టీ బీసీలకు 23 సీట్లు ఇచ్చిందని, కాంగ్రెస్ పార్టీ బీసీలకు 19 సీట్లు ఇచ్చిందని పేర్కొన్న బండి సంజయ్ ఆ రెండు పార్టీలు బీసీలకు వ్యతిరేకమంటూ ఆరోపించారు. బీసీలను అణగదొక్కే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. బీజేపీతోనే బీసీ సీఎం కావడం సాధ్యమని తెలిపారు. బీసీలను సీఎం కేసీఆర్ అవమానిస్తున్నారని మండిపడ్డారు. సీఎం కేసీఆర్ ను టార్గెట్ చేసిన బండి సంజయ్ కాళేశ్వరం ప్రాజెక్టు పై తనదైన విమర్శలు చేశారు. క్షుద్ర పూజలు చేయడమే కాదు అప్పుడప్పుడు కట్టిన ప్రాజెక్టులు కూడా చూడాలని సీఎం కేసీఆర్ ను ఉద్దేశించి ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు. కాళేశ్వరం అన్నారం పంప్ హౌస్ మునగటం జరిగిందని, ప్రాజెక్టు కుంగింది వాస్తవమని, పిల్లర్లకు పగుళ్లు వచ్చింది కూడా వాస్తవమేనని బీఆర్ఎస్ పై తనదైన శైలిలో మండిపడ్డారు. కెసిఆర్ తిన్నదంతా కక్కిస్తామని పేర్కొన్న బండి సంజయ్ కాళేశ్వరం ప్రాజెక్టు కేసీఆర్ తాత ఆస్తి కాదంటూ మండిపడ్డారు. ఇదే సమయంలో కేటీఆర్ కు సవాల్ విసిరారు. నీ అయ్యను పట్టుకుని కాళేశ్వరం ప్రాజెక్టు దగ్గరకు రా నిపుణులను కూడా రమ్మను అని సవాల్ కు సిద్ధమా అంటూ విరుచుకుపడ్డారు.